మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన ఎంపి సురేష్‌శెట్కార్

నారాయణఖేడ్, జూన్ 16 ప్రభాతవార్త: భారీ నీటి పాదరుల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్‌శెట్కార్ మార్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాస గృహంలో కలిసి పూష్పగుచ్చం అంద జేసి పూల మాశాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపీ సురేష్‌శెట్కార్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో శెట్కార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అశోక్ తదితరులు ఉన్నారు.

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న ఎంపీ సురేష్‌శెట్కార్

గోవధ నిర్మూలన చట్టం అమలు చేయాలి

-బీజేపీ మండల అధ్యక్షులు పలుగు గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, జూన్16 ప్రభాతవార్త: గోవులను కోసే ప్రక్రియను నిలిపివేయాలని, వెంటనే గోవధ నిర్మూలన చట్టాన్ని అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షులు పలుపు గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గుమ్మడిదల ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డికి గోవధ నిర్మూలన చట్టం అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. ముస్లిం మైనారిటీలు బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవులను కోసుకొని తినే సాంప్రదాయాన్ని వెంటనే నిలిపి వేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గోవధ నిర్మూలన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు గిద్దె రాజు, జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్‌కుమార్, అంజిరెడ్డి, కావలి ఐలేష్, రాఘవరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

సంగారెడ్డి బ్యూరో, జూన్16 ప్రభాతవార్త: నిబంధనల మేరకు బక్రీద్ పండుగను ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో ఆదివారం కలెక్టరేట్‌లో జిల్లా ఎస్పీ బాలస్వామి, అడిషనల్ ఎస్పీ మహేందర్‌లతో కలిసి రెవెన్యూ, పశు సంవర్ధక, మున్సిపల్, పంచాయితీ, ట్రాన్స్‌పోర్ట్, పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా చాలా ప్రశాంతవంతమైన ప్రాంతం అని, మత సామరస్యానికి చిహ్నం అని, ప్రతి పండుగను కుల మతాలకు అతీతంగా జరుపుకుంటారని, అదే సంస్కృతిని కొనసాగించి ప్రజలందరూ శాంతిభద్రతలను కాపాడటానికి సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఎలంటి అవాంఛనీయ సంగటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ విజయశేఖర్‌రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, మున్సిపల్ కమీషనర్ జానకిరామ్, తహశీల్దార్ మహేందర్‌గౌడ్, పోలీస్, పంచాయితీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాడ్‌ధన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద ఘర్షణ

-వాహనదారుడు, టోల్‌గేట్ సిబ్బంది పరస్పర దాడి

వాహనదారుడు, టోల్‌గేట్ సిబ్బంది పరస్పర దాడి దృశ్యం

చౌటుకూర్, జూన్16 ప్రభాతవార్త: చౌటుకూరు మండల పరిధిలోని తాడ్‌ధన్‌పల్లి టోల్ ప్లాజా వద్ద ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. స్థానిక వాహనదారునిపై టోల్‌గేట్ సిబ్బంది దాడికి పాల్పడ్డారు. సంగారెడ్డి నుండి జోగిపేట వైపు వస్తున్న వాహనదారుడు టోల్ రుసుము చెల్లింపులో టోల్ సిబ్బందితో గొడవకు దిగాడు. టోల్ రుసుము చెల్లించడానికి వాహనానికి ఉన్న ఫాస్ట్‌టాగ్‌లో డబ్బులు లేకపోవడంతో టోల్ సిబ్బంది వాహనాన్ని వెనక్కి తీసి మిగిలిన వారికి దారి వదిలామని చెప్పారు. నేను లోకల్ అంటూ వాహనదారుడు టోల్ ప్లాజా సిబ్బందికి సమాధానం ఇవ్వడంతో టోల్ సిబ్బంది ఐడీ కార్డు చూపించమంటూ వాహనదారుడిని కోరారు. దీంతో ఇద్దరి మధ్య లోకల్, నాన్ లోకట్ అని పరస్పర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరువురి మధ్య ఘర్షణ జరగడంతో టోల్ ప్లాజా ప్రదేశానికి చేరుకున్న స్థానికులపై టోల్ సిబ్బంది దాడికి దిగారు. అనంతరం స్థానికులు కూడా తిరగబడి వారిపై దాడి చేయడంతో కాసుపు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అల్లరి మూఖలను చెదరగొట్టారు.

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, జూలై 16, ప్రభాతవార్త : ఈద్-అల్ అదా (బక్రీద్) పండుగ సందర్భంగా మాజీ మ ంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ముస్లిం సోదరలకు శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలన్నారు. దానధర్మాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని అన్నారు. త్యాగం, సేవకు చిహ్నంగా బక్రీద్ పండుగ నిలుస్తుందన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకుంటారని తెలిపారు. భక్తి భావం,విశ్వాసం,కరుణ, ఐక్యతతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలన్నారు. అల్లా దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.

నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి

సిద్దిపేట రూరల్, జూన్ 16, ప్రభాతవార్త: కుల వృత్తినే జీవనోపాధిగా చేసుకొని జీవనాన్ని సాగిస్తున్న నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని జిల్లా నిర్మాణ కమిటీ సభ్యులు కొండూరు సతీష్‌కుమార్, సింగరాల కనకయ య, సింగిరాల శ్రీనివాసులు తెలిపారు. జిల్లా కేంద్రంలో అదివారం నిర్వహించిన జిల్లా ప్రత్యేక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈనెల 18న జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం పునర్నిర్మాణం కోసం ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తొలి వైద్యులుగా పిలవబడే నాయి బ్రాహ్మణులు అభివృద్ధిలో మాత్రం పూర్తిగా వెనుకబడ్డారని తెలిపారు. నాయి బ్రాహ్మణులను అరి థికంగా, విద్య పరంగా, రాజకీయంగా ముందుకు రావడానికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈనెల 18న సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 9 గంటలకు నిర్వహించే సమావేశానికి జిల్లాలోని 25 మండలాలతో పాటు ప్రధాన పట్టణ నాయి బ్రాహ్మణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని అన్ని గ్రామాల, పట్టణాల నాయి బ్రాహ్మణులకు సంక్షేమ ఫలాలను అందించే విధంగా ఈ నిర్మాణ కమిటీ కృషి చేస్తుందన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న నాయిబ్రాహ్మణులు

రాజాసింగ్ అరెస్ట్ ప్రభుత్వ పిరికిపంద చర్య

మత ఘర్షణలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే

దాడులకు పాల్పడ్డవారిని అరెస్టు చేయకుంటే బంద్ కొనసాగిస్తాం

బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంజా విజయ్ కుమార్

మెదక్ మున్సిపాలిటీ, జూన్16 ప్రభాతవార్త: గోవుల తరలింపును అడ్డుకున్న బీజేపీ, అనుబంధ సంఘాల నేతలపై దాడులకు పాల్పడటాన్ని బీజేప తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని, కత్తిపోట్లు పొడిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంజా విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మెదక్‌లో హిందూ, ముస్లిం వర్గాల మధ్య జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విషయం తెలుసుకోవడానికి మెదక్ పట్టణానికి విచ్చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను హైదరాబాద్‌లోనే అరెస్టు చేయడం రాష్ట్ర ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యే మత ఘర్షణలు ప్రోత్సహిస్తున్నారని, హిందువులపై దాడులకు పాల్పడిన ముస్లిం మైనార్టీలు ఎమ్మెల్యే అనుచరులేనని ఆరోపించారు. గోవులను తరలిస్తున్నారనే సమాచారంతో బీజేపీ అనుబంధ సంఘాల నేతలు ప్రయత్నం చేశారు తప్ప ఎలాంటి దాడులకు పాల్పడలేదన్నారు. బీజేపీ అనుబంధ సంఘాల నేతలపై 50 మంది ముస్లిం సోదరులు దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇస్తే స్పందించలేదన్నారు. ఘటనను అదుపు చేయడంలో పోలీసులు వైఫల్యం చెందారని ఆరోపించారు. అధికార పార్టీకి కొమ్ము కాసేవిధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారన్నారు. గోవులను కోయొద్దని హైకోర్టు చెప్పిన అధికార పార్టీకి చెందిన ముస్లింలకు సహకారం అందిస్తున్నారన్నారు. విషయం తెలుసుకొని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ప్రసాద్‌లు నిరసన తెలిపితే వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని ఆరోపించారు. అరెస్టు చేసిన బీజేప నేతలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మల్కాజిగిరి రౌడీయిజాన్ని ఎమ్మెల్యే మెదక్‌లో చేస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రోహిత్ దాడులను ప్రోత్సహిస్తున్నారన్నారు. దాడల్లో గాయపడ్డ బీజేపీ శ్రేణులను అక్కున చేర్చుకుంటామని, కేసులైన బీజేపీ శ్రేణులకు న్యాయపరంగా అండగా ఉంటామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్‌లు పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారని అన్నారు. ముస్లింల కంప్లీట్‌ను మొదలు తీసుకొని హిందువులు ముందుగా ఇచ్చిన పిటిషన్‌ను పోలీసులు పక్కకు పెట్టారని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మత కల్లోలాలు జరిగాయరి. నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఎలాంటి మత కల్లోలాలు లేవన్నారు. హిందువులనే టార్గెట్‌గా పోలీసులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అనంతరం భజరంగ్ దళ్ రాష్ట్ర కన్వినర్ శివరాం మాట్లాడుతూ గోవులను హత్య చేయొద్దని, హత్య చేసిన వారిని ముందుస్తు అరెస్టు చేయాలని హైకోర్టు చెప్పిందన్నారు. మెదక్‌లో జరిగిన ఘటనను భజరంగ్ దళ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పోలీస్ వ్యవస్థ పూర్తిగా ఫెల్యూర్ అయిందన్నారు. మెదక్‌లో బాద్యులను అరెస్టు చేయకుంటే సీఎం ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కత్తి పోట్లు జరిగితే సుమోటోగా కేసు నమోదు చేయాలి కానీ పోలీసులు వన్ సైడ్ వ్యవహరించారని ఆరోపించారు. కత్తి పోట్లు పొడిచిన వారిని ఇంతవరకు అరెస్టు చేయలేదన్నారు. రాత్రి వరకు అరెస్టు చేయకుంటే బంద్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ చల్లా నరేందర్, విహెచ్‌పీ సత్యనారాయణ, మల్కాజి సత్యనారాయణ, ముక్క సుధాకర్, ఉదయ్ కుమార్, జక్కుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పంజా విజయ్ కుమార్

బంద్‌తో ఖాళీగా మెదక్ జేఎన్ రోడ్డు

మెదక్ బంద్ ప్రశాంతం

గట్టి బందోబస్తు.. పరిస్థితి పర్యవేక్షించిన ఐజీ రంగనాథ్

మెదక్ మున్సిపాలిటీ, జూన్16 ప్రభాతవార్త: మెదక్ పట్టణ బంద్ ఆదివారం ప్రశాంతంగా జరిగింది. శనివారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ, పరస్పర దాడుల నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బీజేపీ, బీజేవైఎంలు ఆదివారం మెదక్ పట్టణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ మేరకు వ్యాపార వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంక్‌లు, హోటళ్లు, దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఆర్టీసీ బస్సులు యదావిధిగా నడిచాయి. బస్టాండ్లు, చౌరస్తాల వద్ద పోలీసు పికెట్లు ఏర్పాటు చేయడంతో పాటు పట్టణంలో పెట్రోలింగ్ నిర్వహించారు. మల్టీజోన్ ఐజీ రంగనాథ్ మెదక్‌కు వచ్చి ఎస్పీ బాలస్వామితో కలిసి పరిస్థితి సమీక్షించారు. శనివారం జరిగిన సంఘటనతో సంబంధం ఉన్న ఇరు వర్గాలకు చెందిన పలువురిని పోలాసులు అరెస్టు చేశారు.

శాంతి సామరస్యంతో మెలిగాలి.. ఐజీ రంగనాథ్

విలేకరులతో మాట్లాడుతున్న ఐజీ రంగనాథ్

ఇరు వర్గాల మధ్య గొడవల నేపథ్యంలో ఆదివారం మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన మల్టీజోన్ ఐజీ రంగనాథ్ మాట్లాడుతూ ఒక వర్గం మరో వర్గాన్ని రెచ్చగొట్టుకోవడం, గొడవలు పడటం, దుకాణాలు, ఆసుపత్రులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇలాంటి సంఘటనల వల్ల అమాయకులు బలవుతారన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారు శాంతి సామరస్యంతో మెలగాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి సామరస్యంగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ బాలస్వామి, ఏఎస్పీ మహేందర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్ లక్ష్మీనారాయణగౌడ్, బీజేపీ జిల్లా నాయకులు నందారెడ్డి, గడ్డం కాశీనాథ్, నాయకులు ఖాజా మొహినోద్దీన్, జావద్ మౌలానా, భారత్ ఆరిఫ్, హఫీజ్, అంజద్, అష్టల్, అహ్మద్ బేగ్, షాహెద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజన నాయకులు

బాలికను అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన నాయకులు

హుస్నాబాద్,జూన్ 15,ప్రభాతవార్త హైదరాబాద్‌లోని మియాపూర్‌లో గిరిజన బాలికను అత్యాచారం చేసి,హత్య చేసిన నిందితులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన నాయకులు నిరసన వ్యకనతం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకు దెరువు కోసం హైదరాబాద్ వచ్చిజీవిస్తున్న గిరిజన కుటుంబానికి చెందిన మైనర్ బాలికను అమానుషంగా అత్యాచారం చేసి అమానుషంగా హత్య చేయడం దారుణమన్నారు.రాష్ట్రంలో అగ్రవర్గ కులాలకు ఇలా జరిగితే ప్రభుత్వం ఇలాగే ఊరుకునేదా అని ప్రశ్నించారు.గిరిజన కుటుంబానికి చెందిన చిన్నారిని హత్య చేసి నాలుగు రోజులు గడుస్తున్నా పోలీసులు నిర్యక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బాదిత కుటుంబానికి మద్దతుగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు గుగులోతు తిరుపతి నాయక్,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజునాయక్,పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సత్యం నాయక్,రైనా నాయక్‌తో పాటు ఎస్ఎఫ్ఐ నాయకులు గుగులోతు రాజునాయక్,భూక్య అనిల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది

బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రతాప్‌రెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్ టౌన్, జూన్ 16, ప్రభాతవార్త: మాజీ సిఎం కెసిఆర్‌పై విద్యుత్ కమిషన్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. అదివారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడారు. అబద్ధపు హామీలతో అసత్యపు ప్రచారాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్ వం ఇచ్చిన వాగ్దానాలను 420 హామీలను అరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక గత ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం కొండపోచమ్మ, మల్లన్న సాగర్, రంగనాయకసాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం రైతుల పొలాల్లో గోదావరి జలాలను పారించి రైతులకు సాగునీరు అ ందించిన ఘనత కెసిఆర్‌దేనని తెలిపారు. చీకట్ల నుంచి వెలుగులు నింపిన సూర్యుడు కెసిఆర్ అన్నారు. కెసిఆర్‌పై విద్యుత్ కమిషన్ విచారణ పేరుతో ప్రస్తుత ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. ఫోన్ టాపింగ్ కాళేశ్వరం పేర్లతో అరు మాసాలలో రాజకీయపదం గడపారన్నారు. తాజాగా విద్యుత్ కమిషన్ పేరిట సాకులతో కెసిఆర్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తుంటే ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు అరోపణలు చేయడం సరికాదన్నారు. చట్టబద్ధతలేని కమిషన్‌ను వెంటనే వెనుక్కు తీసుకోవాలన్నారు. అ కమిషన్ ఎక్కడ కూడా చెల్ల నేరదు అన్నారు. ఎలాంటి అభివృద్ధి లేకుండా 40 వేల కోట్లు అప్పు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సమావేశంలో ఎఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బెండ మధు.జడ్పీటిసి పంగ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలు చేయాలి

సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు రాములు

సిద్దిపేట, ప్రభాతవార్త, ప్రతినిధి : కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని టిటిసి భవన్‌లో అదివారం సిఐటియూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించి మాట్లాడారు. దేశంలో పేరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మిక వర్గానికి కనీస అవసరాలు తీరడానికి కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలన్నారు. దేశంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులపట్ల పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తుందన్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతుందన్నారు. పెట్టుబడి దారుల కొమ్ముకాస్తూ కార్మిక వర్గానికి కనీస వేతనాలు ఇవ్వకుండా దోపిడి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలు కాపాడాలంటే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. గతంలో 73 రకాల పరిశ్రమల వేతన జీవోలను సవరించి గెజిట్ చేసినప్పటికి అమలులో జాప్యం చేశారన్నారు. ఇప్పటికైనా పేరిగిన వేతనలు అమలు చేయాలన్నారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు దినసరి కూలీ రూ.600 తగ్గకుండా ఇవ్వాలన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన రాజీలేని పోరాటాలను చేస్తామన్నారు. జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, కారి ్మకుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సిఐటియు నాయకులు గోపాలస్వామి, కాటం మధు, చొప్పరి రవికుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియూ నాయకులు చంద్రారెడ్డి, మహేష్, వేణుగోపాల్, రంగారెడ్డి, సుధాకర్, బాలనర్సయ్య, కృష్ణమూర్తి, రవి, ఎల్లయ్య, సమ్మయ్య, భాస్కర్, కనకయ్య, అశోక్, కనకరాజు, పర్శరాములు, లక్ష్మీ, వసంత, భాగ్యలక్ష్మీ, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న చుక్క రాములు

పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మల్లన్న సన్నిధికి తరలివచ్చిన భక్తులు

కొమురవెల్లి, జూన్ 16, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయానికి అదివారం భక్తులు తరలివచ్చారు. భక్తులు నిత్య కళ్యాణం, స్వామి వారికి పట్నాలు, బోనాలు, తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్క ఎల్లమ్మకు బోనాలు, పట్నాలు వేసి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ అధికారులు ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. కార య్రక్రమంలో అలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ ఏఈవోలు గంగ శ్రీనివాస్, సిబ్బంది అంజయ్య. మధుకర్, నవీన్, సందీప్, మాధవి, విజయ్‌కుమార్,కనకయ్య, ఎం.డి.హాయ్‌మత్, అర్చకులు, ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేయడం సమంజసం కాదు

-మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్

పెద్దశంకరంపేట, జూన్16 ప్రభాతవార్త: గోవులను సంరక్షించాలని కోరుతూ శనివారం మెదక్ పట్టణంలో జరిగిన సంఘటనకు సంఘీభావం ప్రకటించిన మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ప్రసాద్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులను, గో సంరక్షకులను పోలీసులు అరెస్టు చేయడం సమంజసం కాదని మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోవులను సంరక్షించాలని హైకోర్టు ప్రభుత్వానికి ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. మెదక్‌లో జరిగిన ఘటనలో పోలీసులు బీజేపీ నాయకులను, గో సంరక్షకులను అర్ధరాత్రి అరెస్టు చేయడం దారుణమన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ప్రభుత్వం, పోలీసులు పాటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు సూర్యప్రకాష్, అశోక్, శ్రావణ్‌కుమార్, మంగలి కృష్ణ, ఎర్ర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్

పిల్లలకు నులి పురుగుల మందులను వేయించాలి

ఎంపిపి అధ్యక్షురాలు అనసూయ

కొండపాక, జూన్ 16, ప్రభాతవార్త కల్లిదండ్రులు తప్పని సరిగా తమ పిల్లలకి నులి పురుగుల (నట్టల) నివారణ మందులను వేయించాలని ఎంపిపి మంచాల అనసూయ, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవి రవీందర్ సూచించారు. ఎంపిడిఒ కార్యాలయంలో జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా సన్నహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 20న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్‌వాడిల్లో ఒక యెదాది వయస్సు నుండి 19 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఉచితంగా నులి పురుగుల నివారణ మందులను వైద్య సిబ్బంది అధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎఎన్ఎంలు, అశా వర్కర్‌లు, అంగన్‌వాడి టీచర్లు కార్యక్రమంలో పాల్గొని మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు తప్పని సరిగా గ్రామాల్లోని పిల్లలకు వారి తల్లిదండ్రులు మందులను వేయించేలా చూడాలని కోరారు. ఈ మందులను వేసుకోవడం వల్ల పిల్లల్లో నట్టలు నివారించబడి పిల్లలు అరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, ఎంపిఒ వీర్రాజు, ఎంపిటీసిలు యాదగిరి, అంజనేయులు, కుకునూరుపల్లి, కొండపాక వైద్యులు పర్‌హిన్, శ్రీధర్, నాయకులు మంచాల కనకరాములు, అరుట్ల కనకయ్య, కుకునూరుపల్లి హెఈఒ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న క్రాంతికుమార్

విద్యారంగ సమస్యలను పరిష్కారించాలి

సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని ఇండియన్ నేషనల్ యుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు పి.క్రాంతికుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విద్యారంగ సమస్యలపై జరిగిన జనసభలో ఆయన ప్రసంగించారు. ముఖ్యంగా ప్రతి ఆదివారం పాఠశాలలు, కళాశాలలు, ఇనిస్టిట్యూట్‌లను బంద్ చేయాలని, ప్రతి కళాశాలలో అమ్మాయిలు ఉపయోగించే వాష్‌రూమ్‌లను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కాలేజీలో 8,9 గంటలకు మించి తరగతులను నిర్వహించరాదని, విద్యార్థులనుగాని, వారి తల్లిదండ్రులనుగాని యాజమాన్యాలు కోట్టినా, తిట్టినా, అవమానిస్తే 48 గంటలలోగా ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రతి కళాశాలలో యాజమాన్యాల ఆగడాలపై ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడానికి టోల్ ఫ్రీ నెంబరును నోటీస్ బోర్డులో పెట్టాలని, టీచర్లు విద్యార్థులకు పాఠాలు చెప్పడం తప్ప మరొక పని కింద ఉపయోగించరాదని, సెలవు దినాలు అందరికి సమానంగా ఇవ్వాలని ఆయన కోరారు. విద్యార్థుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా జనసభలు నిర్వహించి, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తామన్నారు. కళాశాలల యాజమాన్యాలు పై రూల్స్‌ను పాటించకపోతే అన్ని పార్టీలు, సంఘాలతో కలిసి పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. జనసభలో పార్టీ నాయకులు లింగం, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్‌బజాజ్, హర్ష తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు వివిధ సమస్యలను వివరించారు.

అద్భుతంగా సాగిన సినీ సంగీతం, భరతనాట్య ప్రదర్శలు

చిక్కడపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: సుస్వర సుగుణ కళాభారతి నిర్వహణలో రవిమన్యు ఆర్ట్స్ స్వచ్ఛంద సేవా సాంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి, చిన్నారుల భరతనాట్యం, మిమిక్రి సాంస్కృతిక కార్యక్రమాలు, చంద్రమోనేష్ 2వ జయంతి కార్యక్రమం ఆదివారం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథులుగా బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, మల్లెపూల వెంకటరమణ పాల్గొని గాయనీ గాయకులను, నృత్యాలు ప్రదర్శించిన వారిని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వినయకుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు సౌభాగ్యలక్ష్మి, గోపాల్, లక్ష్మీ, నృత్యకళాకారులు, చిన్నారులు చేతన, లాస్య, చెక్రిక, చైత్ర, లోహిత, సుచరిత, ఆర్య, వినీత తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ

మాట్లాడుతున్న చేవెళ్ల ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: జన్మతా గాని, వివిధ ప్రమాదాల కారణంగా వైకల్యం పొందిన వారికి నారాయణ సేవా సంస్థాన్ ఉదయపూర్ తన ఔదార్యాన్ని చాటుకుందాని ఇది గొప్ప సేవా కార్యక్రమం అని చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కొనియాడారు. వికలాంగుల కోసం నారాయణ సేవా సంస్థాన్ ఆదివారం కింగ్‌కోఠిలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కృత్రిమ అవయవాల పంపిణి కార్యక్రమాన్ని బిజెపి నాయకురాలు మాధవీలతతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఉదయపూర్‌కు చెందిన నారాయణ సేవా సంస్థాన్ ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డును గెలుచుకున్నదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో సంస్థాన్ అంతర్జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ కైలాష్‌చంద్ర అగర్వాల్, ట్రస్టీ దేవేంద్ర చౌబిస్, ప్రతినిధులు జస్మత్‌పటేల్, అల్కాచౌదరీ, భగవాన్‌ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు వందలాది మందికి సంస్థాన్ కృత్రిమ అవయవాలను పంపిణి చేసింది.

నాన్ టీచింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మాట్లాడుతున్న ఎం.డి.యూసఫ్

సైఫాబాద్, జూన్ 15 ప్రభాతవార్త: రాష్ట్రలోని మైనార్టి రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్‌గా పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, బీమా, ఈఎస్ఐ, కనీస వేతనాలు చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో మైనార్టి రెసిడెన్షియల్ పాఠశాలలతోపాటు ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియన్ పాఠశాలల్లో కూడా 12 వేల మంది నాన్ టీచింగ్‌లో పనిచేస్తున్నారని, వీరంతా వెట్టి చాకిరి చేస్తున్నారని, కనీస వేతనాలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఎఐటియుసి భవన్‌లో తెలంగాణ మైనార్టి రెసిడెన్షియల్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎం.డి.యూసఫ్ మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభంలో అనేక మందిని తొలగిస్తున్నట్లుగా ప్రభుత్వం సర్కులర్ జారీ చేసిందని దీన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చేటప్పుడు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, కార్యదరు ్శ సమ్మయ్య నండూరి కరుణకుమారి మాట్లాడుతూ గత 12 నెలలుగా కార్మికులకు బకాయిపడ్డ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జహంగీర్, ఫిరోజ్, కె.రేణుక, ఎం.డి.ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎంపీ ఈటల రాజేందర్

కంటోన్మెంట్,జూన్ 16 ప్రభాతవార్త: మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎంపీ ఈటెల రాజేందర్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్, గురు ద్వార్ టెంపుల్ ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుద్వార్ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఎంపీ ఈటెలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, బిజెపి నాయకులు పిట్ల నాగేశ్, చిన్న వీరయ్య, కొంతం నరేశ్, విజయరామరాజు, శ్రీనుముదిరాజ్‌తో పాటు గురు ద్వార్ డెంపుల్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ దీపిక తదితరులు

నగరంలో విస్తరిస్తున్న హైటెక్ వ్యభిచారం

- టెక్నాలజీని ఉపయోగించుకుని పెట్రేగిపోతున్న అక్రమార్కులు..
- పోలీసుల కన్నుగప్పి రకరకాల పద్ధతులలో అవినీతి పనులు..
- పోలీసులు గ్రహించే లోపు మరో పద్ధతిలో అక్రమ కార్యకలాపాలు..
- పట్టుబడినా మళ్ళీ బయటకు వచ్చి అదే వ్యాపారం..
- అక్రమార్కులు వాడుతున్న టెక్నాలజీ చూసి తలలు పట్టుకుంటున్న పోలీసులు

వంజగుట్ట, జూన్ 16 (ప్రభాతవార్త): నగరంలో నానాటికీ హైటెక్ పద్ధతిలో వ్యభిచార కార్యకలాపాలు మితిమీరిపోతున్నారు. పోలీసులకూ అంతుచిక్కకుండా రకరకాల పద్ధతుల్లో వీరు అక్రమ చర్యలను కప్పిపుచ్చుకుంటూ యధేచ్ఛగా పనులు కొనసాగిస్తున్నారు. వీటికోసం ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పోలీసులకే సవాల్‌గా మారుతున్నారు. గతంలో అయితే గుట్టుచప్పుడు కాకుండా ఇలాంటి వ్యాపారాలు చేసుకునే వారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి పట్టుకునే వారు. ఇపుడు అక్రమార్కులు నయా ట్రెండ్ ఫాలో అవుతూ రోజుకొక స్థావరం మారుస్తూ ఎవరికీ అందనంత ఎత్తులో రోజూ లక్షలు దాటి కోట్లలో ఈ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తున్నదని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ సీనియర్ పోలీసు అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. ముఖ్యంగా నగరంలోని సోమాజీగూడ, పంజగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ ప్రాంతాల్లో ఈ మధ్యకాలంలో ఈ తరహా సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయనేది బహిరంగ రహస్యమే. గురువారం సోమాజీగూడలోని ఓ ప్రముఖ హోటల్‌లో వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేయగా వారికి విస్తుగొలిపే రీతిలో అక్కడి వాతావరణం కనిపించింది. అక్కడ విటులు, వ్యభిచారిణులు, బ్రోకర్లు పట్టుబడడం ఒక ఎత్తు అయితే వారి దగ్గర స్వాధీనం చేసుకున్న నగదు, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు, చెక్‌బుక్‌లు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ పే, గూగుల్ పేలాంటి నగదు లావాదేవీలు దాటిపోయి పెద్ద మొత్తంలో వారికి నగదు చెల్లించాల్సి రావడంతో తాము ఈ పద్ధతుల ద్వారా నగదు చెల్లింపులు జరుపుతున్నట్లు విటులు పోలీసుల విచారణలో వెల్లడించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దొరికినవాడు మాత్రమే దొంగ అని ఈ తరహా కార్యకలాపాలను ఆపుచేయడం ఎవరివల్ల కాదని, తమకు స్పష్టమైన సమాచారం వస్తే దానిని ధృవీకరించుకున్న తర్వాత మాత్రమే ఇలాంటి పెద్ద హోటళ్లలో దాడులు చేయగలుగుతామని లేకుండా ఆ ఛాయలకు తాము వెళ్లలేమని పోలీసులు అంతర్గత సంభాషణలలో వ్యాఖ్యానిస్తున్నారు. ఆధునికటెక్నాలజీని ఉపయోగించుకుని రకరకాల పద్ధతుల ద్వారా వీరు తమపనులు చేయడం పోలీసులకే సవాల్‌గా మారుతున్నది. పొరపాటున పట్టుబడిన వారు కూడా జైలు నుండి బెయిల్‌పై వచ్చి ఇదేపంథాను కొనసాగించడానికి కారణం ఈజీ మనీకి అలవాటు పడి వ్యసనాలకు బానిస అవడమే ప్రధాన కారణమని బంజారాహిల్స్ నివాసి, అడ్వకేట్ ఒకరు వ్యాఖ్యానించారు.

హాస్టళ్లే అడ్డాలు...

ఇతర ప్రాంతాల నుండి అమ్మాయిలను నెలవారీగా వారికి ఇంతమొత్తం చెల్లించి నగరంలోని పలు ప్రాంతాల్లోని హాస్టల్స్, పీజీలలో ఉంచుతున్నారు, ఆన్‌లైన్‌లో వారి వివరాలు, ఫొటోలను ఉంచి విటులను ఆకర్షించి ప్రధాన హోటళ్లకు వారిని పంపుతారని సంజీవరెడ్డినగర్‌లో ఓ పీజీ లో పనిచేసే వర్కర్ ఒకరు తెలిపారు. వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లలో డే డ్యూటీ, నైట్‌డ్యూటీ పేరుతో ఎపుడుపడితే అపుడు వచ్చే సౌకర్యం ఉండడంతో వారు యధేచ్ఛగా రాకపోకలు సాగిస్తూ బయట అక్రమ కార్యకలాపాలు సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ఇక్కడ బ్రోకర్లు ఎవరూ డైరక్ట్‌గా కలవకుండా ఆన్‌లైన్ ద్వారా ముందుగా నగదు తీసుకున్న తర్వాత పోలీసులు కనిపెట్టని సురక్షిత ప్రాంతానికి వీరిని సరఫరా చేస్తూ ఉంటారు. సెంట్రల్ మానిటరింగ్ సిస్టం ఒకటి ఏర్పాటు చేసుకుని భారీఎత్తున ఈ దందా నడుపుతున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకునే వారు ఒకరు, మరోపక్క వీరిని సరఫరా చేసే టీమ్‌లు బయట వెయిట్ చేస్తుంటాయి.. మళ్లీ వీరిని గూటికిచేర్చేవరకు వీరిదే బాధ్యత అని, ప్రతిదీ పక్కా ప్లాన్‌తో వీరు తమ పనులు చక్కబెడుతుంటారని టాస్క్‌ఫోర్స్‌లో పని చేసే కిందిస్థాయిఉద్యోగి ఒకరు వెల్లడించారు. ముఖ్యంగా వీరు స్టార్ హోటళ్లు, ఖరీదైన అతిథి గృహాలతో పాటు నగర శివారు ప్రాంతాలలోని ఫాం హౌస్‌లను తమకు ఇబ్బందిలేని స్థావరాలుగా ఎంచుకుంటారు.

మేల్ క్లబ్‌లకు భలే గిరాకీ...

నగరంలో ఇపుడు మేల్ ప్రాస్టిట్యూట్స్‌కు యమ గిరాకీ పెరిగింది. వీటికోసం ఏకంగా ప్రైవేట్ క్లబ్‌లు, ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసుకుని మరీ తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. పంజగుట్ట, బంజారాహిల్స్, హైటెక్‌సిటీ పరిసర ప్రాంతాలలో వీరికి కొన్ని పిన్ పాయింట్స్ ఉంటాయి. ముందుగా నిర్ణయించుకున్న ప్రకారం ఫలానా ప్రాంతంలో పాయింట్‌కు చేరుకుని సెకన్‌లలో వారిని అక్కడ నుండి తరలిస్తుంటారు. వీరికోసం సైలంట్ క్లబ్స్ లాంటి రకరకాల పేర్లతో వీరు గ్రూప్‌లను నడుపుతుంటారు. సిటీలో వెస్టన్ కల్చర్ పేరుతో విస్తరిస్తున్న ఈనయా గలీజ్ వ్యవహారం ఇపుడు అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నదంటే అతిశయోక్తి కాదు. ఇలా నగరంలో శాఖోపశాఖలుగా విస్తరిస్తున్న హైటెక్ వ్యభిచార కార్యకలాపాలను సమూలంగా ఆటకట్టించాలంటే సిటీ పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా సిటీ పోలీస్‌యాక్ట్‌లో సవరణలు చేపట్టి ఈ రంగంలో పేట్రేగిపోతున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటే కొంతమేర అయినా ఫలితం ఉంటుందని నగర వాసులు అభిప్రాయపడుతున్నారు.

ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 16, ప్రభాతవార్త

కెపిహెచ్‌బి కాలనీ డాక్టర్ రావుస్ ఈఎన్‌టీ వైద్యశాలలో ఫాదర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. కెపిహెచ్‌బి కాలనీలోని డాక్టర్ రావుస్ ఈఎన్‌టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా నిర్వహించిన కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేసిన చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఫాదర్స్‌డేవేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకకు ముఖ్య అతిథులుగా వైద్యశాల చైర్మన్ డాక్టర్ జి.వి.ఎస్.రావు, మేనేజింగ్ డైరెక్టర్ చైతన్యరావు, డైరెక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు చిన్నారులతో కలిసి కేక్ కటిచేసి, ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారులకు గిఫ్ట్‌లను (స్కూల్ బ్యాగ్, కంపాస్క్స్, లంచ్‌బాక్స్, పెన్సిల్లతో కూడిన కిట్)ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు మాటలు రాకపోవడానికి ప్రధానమైన కారణం పుట్టుకతోనే చిన్నారుల చెవిలో లోపాలు ఉండడమేనని, చెవికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించి అనుభవజ్ఞులైన డాక్టర్లతో శస్త్ర చికిత్స చేయిస్తే మాటలురాని చిన్నారులు తిరిగి మామూలు మనుషుల్లా మాట్లాడగలుగుతారని ఆ పిల్లల మొహాల్లో చిరునవ్వు కనిపిస్తుందని అన్నారు. మాటలు రాని చిన్నారులలో లోపాలను సకాలంలో గుర్తించి సరైన శస్త్ర చికిత్సలు చేయించాలని వారికి బంగారు భవిష్యత్తును అందించాలని తల్లిదండ్రులను కోరారు. సమాజంలో ఎందరో చిన్నారులు మూగ చెవిటి సమస్యలతో బాధపడుతున్నారని వారందరికీ సేవ చేయాలన్న సంకల్పంతో రావు ఈఎన్‌టీ వైద్యశాల ఆధ్వర్యంలో ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సను అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు వైద్యశాలలో 50మందికి పైగా పేద చిన్నారులకు ఉచితంగా అత్యాధునిక వైద్య పరికరాలతో అనుభవజ్ఞులైన డాక్టర్ రావు పర్యవేక్షణలో శస్త్ర చికిత్సలు నిర్వహించి వారికి తిరిగి మాటలు వచ్చేలా చేయడం జరిగిందన్నారు. వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స సేవలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో పేదలకు మరిన్ని వైద్య సేవలను ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల డాక్టరున్ల, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారులతో ఆసుపత్రి నిర్వాహకులు ఈఎన్‌టి డాక్టర్ జి.వి.ఎస్.రావు, సిబ్బంది

ఆటోమేటిక్ ఓటీపీ ఫిలప్ ద్వారా రూ.4లక్షలు దోపిడీ

హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త: కెవైసీ అప్‌డేట్ చేసే పేరుతో సైబర్ నేరగాళ్ళు రూ.4లక్షలు కాజేసిన ఘటన ఆదివారం వెలుగు చూసింది. సైబర్ క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం, నగరానికి చెందిన మహిళ(56)కు కెనరా బ్యాంకులో ఖాతా ఉంది. ఇటీవలె ఆమెకు కెవైసీ అప్‌డేట్ చేయవలసిందిగా, లేకుంటే ఆమె ఖాతా బ్లాక్ చేయబడుతుందంటూ కెనరా బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ పేరుతో మెసేజ్ వచ్చింది. అందులో కేవైసీ అప్‌డేట్ చేయడానికి కస్టమర్ కేర్ నెంబర్ పేరుతో ఒక నకిలీ నెంబరు ఇచ్చారు. దాంతో ఆ నెంబరుకు బాధితురాలు ఫోన్ చేసి తన కేవైసి అప్‌డేట్ చేయవలసినదిగా కోరింది. ఆమెతో ఫోన్లో మాట్లాడిన నకిలీ కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్ ఒక లింకు పంపగా, బాధితురాలు దానిని క్లిక్ చేసింది. దాంతో ఆ లింక్ లోడ్ అయ్యి ఆమె ఖాతాలోంచి రూ.4,50,000 నకిలీ కస్టమర్ కేర్ మోసగాడికి బదిలీ అయిపోయాయి. అంతే కాకుండా ఆమె ఫోన్లో ఓటీపీలు ఆటోమెటిక్‌గా తీసుకోబడడంతో ఈ సైబర్ దోపిడీ జరగడానికి మార్గం సులువుగా మారింది. దాంతో బాధితురాలు నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆమె డబ్బు రికవరీ చేసే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

పోలీసు వారి సూచన:

వివిద సాఫ్ట్‌వేర్‌ల సాయంతో బ్యాంకు అధికారిక మెసేజిల రూపంలో నకిలీ సందేశాలను పంపుతూ సైబర్ నేరగాళ్ళు వల వేస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులు చెబుతున్నారు. అటువంటి మెసేజిలను నమ్మకుండా, అవసరమైతే బ్రాంచికి వెళ్ళే కేవైసీ అప్‌డేట్ తదితర పనులు చూసుకోమన్నారు. ప్రజలు తమతమ చారవాణులలో ఆటోమేటిక్ ఓటీపీ ఫిలప్ ఆప్షన్‌ను డిజేబుల్ చేయమని సూచించారు. తమ ప్రమేయం లేకుండా ఓటీపీ నెంబరు దానంతటదే ఫిల్ అయ్యేలా చేసే ఆప్షన్‌ను సైబర్ నేరగాళ్ళు ఆసరాగా తీసుకున్నట్లు తెలిపారు. ఓటీపీ అనేది భద్రతా సేవ అని, తమ ఖాతాలోని నగదుని బదిలీ చేసేటప్పుడు ఖాతాదారుని ధృవీకరణ కోసం, సైబర్ దోపిడీలు అరికట్టే సాధనంగా రూపొందించబడినదనీ, దీనిని ఆటోమేటిక్ ఫిలప్ జరిగేలా పెట్టడం వల్ల సైబర్ నేరాలకు ఆస్కారముందని సైబర్ పోలీసులు తెలియజేశారు. అంతే కాకుండా ఓటీపీలను, సీవీవీ నెంబర్లను బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్ చేసిన ఎవ్వరికీ చెప్పవద్దని పేర్కొన్నారు. కేవైసీ చేసుకోకపోతే మీ ఖాతాలు బ్లాక్ అయిపోతాయని ప్రజలను కంగారు పెట్టి వారు డబ్బు దోచుకుంటారని, ఇటువంటి ఫేక్ ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని చెప్పారు. ఏదైనా సైబర్‌నేరం సంభవించి డబ్బు దోపిడీ జరిగితే ఆలస్యం చేయకుండా 1 9 3 0కి ఫోన్ చేసి సమాచారమిచ్చి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం తప్పనిసరి అంటూ పోలీసులు సూచించారు.

18వ తేదీ నుంచి వసంతక్క, ప్రసాద్ వర్ధంతిసభలు

సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: లైసెన్స కూర రాజన్న హంతక ముఠా జరిపిన కాల్పుల్లో అమరులైన కామ్రేడ్స్ ఎం.వి.ప్రసాద్, వసంతక్కల 19వ వర్ధంతి సభలను ఈ నెల 18వ తేదీ నుంచి 25వ తేదీవరకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారిగా సభలు, సమావేశాలు నిర్వహించి, విప్లవకారుల ఐక్యతకు, బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి కృషి చేయాలని సిపిఐ (ఎంఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటి ప్రజలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్, ఐఎఫ్‌టియు (శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, భారత ప్రగతి శీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సవంగి పద్మ, రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత తదితరులు ఈ వర్ధంతి సభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి నిర్మించిన గోదావరిలోయ విప్లవ ప్రతిఘటనోద్యమం పెడతోవ పట్టి బలహీనపడటానికి వివిధ సంస్థల విచ్ఛిన్నతకు కారకుడు జనశక్తి కూర రాజన్న ఆరోపించారు. దోపిడీ, పీడన, అణిచివేతలేని సమసమాజ నిర్మాణానికి వందలాది మంది కామ్రేడ్స్ తమ ఆత్మ బలిదానాలతో బలమైన సిపిఐ (ఎంఎల్) పార్టీగా నిర్మితమవుతున్న క్రమంలో అతను అనుసరించిన విప్లవ వ్యతిరేక అన్యవర్గ దోరణులు భారత విప్లవాన్ని తీవ్రంగా నష్టపరిచాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

రాజకీయ, సైద్ధాంతిక నిర్మాణపరమైన అంతర్గత పోరాటంలో నిలబడలేక విప్లవ సాంస్కృతిలో రౌడియిజం, గుండాయిజాన్ని చొప్పించారని వారు ధ్వజమెత్తారు. పార్టీలో ముం దుకు వచ్చిన ప్రజాస్వామిక సమస్యలను పరిస్క రించడంలో విఫలమైన రాజన ్న విప్లవ వ్యతిరేకులు, అరాచకాలు, ఇన్‌ఫార్మర్ల పేరిట అంతమొందించే సంస్కృతిని పెంచి పోషించారని ఆరోపించారు. ఇప్పటికైనా అతను పుల్లారెడ్డి వారసుడిగా నిలబడి విప్లవ అభిమానులకు, ప్రజానీకానికి క్షమాపణలు చెప్పి విప్లవ నిబద్ధతను చాటుకోవాలని వారు కోరారు. లేకపోతే చరిత్ర కూర రాజన్నను క్షమించదని వారు హెచ్చరించారు.

మాట్లాడుతున్న మల్లేపల్లి ప్రభాకర్

ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ప్రశాంతంగా ముగిసిన న్యూక్లబ్ ఎన్నికలు

ఏక గ్రీవంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్

కంటోన్మెంట్,జూన్ 16 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఫ్యామిలీ న్యూ క్లబ్ ఎన్నికలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. క్లబ్‌లో 2200 మంది క్లబ్ సభ్యులు ఉండగా క్లబ్ అధ్యక్షునిగా నోముల ప్రకాశ్ రావ్ ఏక గ్రీవంగా ఎన్నికైయ్యారు. కమిటీ మెంబర్లుగా మూడు స్థానాలకు, 5 స్థానాలకు కిరణ్ కుమార్ కచం, నరేశ్‌రాజ్ ఎస్. ప్రియాంక ఎల్, వెంకట్ సాయికుమార్ ఎం, వినేయ్ కుమార్ ఐదుగురు కమిటీ మెంబర్లుగా పోటీ చేశారు. ఏక గ్రీవంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాశ్ 3వసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం. ఎన్నికైన కమిటీ సభ్యుల పదవి కాలం సంవత్సరం పాటు ఉంటుందన్నారు.

బాలికలు సైన్సు,టెక్నాలజీ రంగాలలో అభివృద్ధి సాధించాలి

నాప్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్

బాలికలతో నాప్ అధ్యక్షులు కందుల అనిల్ కుమార్,వి.పర్వతాలు

చార్మినార్,జూన్ 16 ప్రభాతవార్త : పాతబస్తీ దూద్‌బౌలి అశ్రిత్ హోమ్‌లో ఆదివారం ఎన్ఎపి ఆధ్వర్యంలో ఫాదర్స్ డే కార్యక్రమం జరిగింది. అశ్రిత్ హోంకు చెందిన బాలికలకు నాప్ తరుపున ఆయన నోట్ పుస్తకాలతో పాటు ఇతర వస్తువులు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నాప్ అధ్యక్షులు కందుల అనిల్ కుమార్ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే సైన్సు, టెక్నాలజీ రంగాలలో ఉన్నతిని సాధించవల సిన అవసరం ఉందని తెలిపారు. అశ్రిత్ హోంకు చెందిన బాలికలకు నాప్ తరుపున ఆయన నోట్ పుస్తకాలు, స్కూల్ బ్యాగులతో పాటు ఇతర వస్తువులు అందజేశారు.గత పది సంవత్సరాలు నుంచి అశ్రిత్ హోం చిన్నారులకు విద్య,వైద్యం,పౌష్టికాహార విషయంలో సహాయ సహకారాలు అందిస్తున్న నాప్ సంస్థకు అశ్రిత్ ప్రోగ్రామ్ మేనేజర్ వి.పర్వతాలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాప్ ఫౌండేషన్ సభ్యులు కందుల నేహ,కందుల అరుణ జ్యోతి, క్యూకెఎస్ విక్రమ్, అశ్రిత్ సంస్థ సిబ్బంది షేక్ రమీజా బేగం,గోరెల్లి శిరీష, బి.మమతతో పాటు పలువురు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులలో పాతబస్తీ కాంగ్ర

రైతులందరికీ ఆగస్టు 15లోపు భేషరతుగా రైతు రుణమాఫీ చేయాలి : జంగయ్య డిమాండ్

మాట్లాడుతున్న సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య

మొయినాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: మొయినాబాద్ మండలంలోని సజ్జన్‌పల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టుపార్టీ మొయినాబాద్ మండల కౌన్సిలర్ సమావేశం సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులు తీసుకున్న పంట రుణాలను ఆగస్టు 15లోపు మాఫీ చేస్తానని అనేక దేవుళ్లపైన ప్రమాణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులందరికీ రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని పాఠశాలల్లో జీవో నెంబర్ 1కి విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్నారని అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యలపై విద్యాశాఖ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులు ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరపున పోటీలో ఉండాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు.

అజిత్‌నగర్‌లో ఏఐటీయూసి జెండాను కూల్చిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

ఏఐటీయూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ డిమాండ్

మొయినాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: అజిత్‌నగర్‌లో మండల ఏఐటియుసి కార్యదర్శి బోనాల ప్రభాకర్ మరియు కార్మికులు కలిసి శనివారం గ్రామంలో ఏఐటియుసి జెండా దిమ్మెను నిర్మించారు. అదే రోజు రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు జెండా దిమ్మెను కూల్చి వేశారు. జెండా దిమ్మెను కూల్చివేసిన దుండగులను పోలీసులు గ్రామంలో పర్యటించి గ్రామంలో ఉన్న సిసి కెమెరాలను పరిశీలించి దుండగులను వెంటనే అరెస్టు చేయాలని లేనిచో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వడ్ల మంజుల జిల్లా ఏఐటీయూసి నాయకులు రఘు నారాయణ మండల సహాయ కార్యదర్శి వెంకటయ్య ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎండి జలీల్ సత్యనారయణ గౌడ్ ఎండి జాంగీర్ శ్యాం సుందర్ మంగలినర్సింలు కే రాములు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ అంటేనే గొప్ప సేవ సంస్థ ప్రొఫెసర్ లుంబాద్రి

ఘనంగా కేజీ రెడ్డి కళాశాల వార్షికోత్సవం ఆకట్టున్న విద్యార్థుల ప్రదర్శనలు

మొయినాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: కేజిరెడ్డి కళాశాలలో ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించి అద్భుతంగా వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. మొయినాబాద్ మండలం చిలుకూరు ప్రవీణ్‌లో ఉన్నటువంటి కేజిరెడ్డి ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ కళాశాల కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతి థిగా తెలంగాణ ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ ఆర్ లుంబాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థ నడిపించడం అంటే ఈ సమాజానికి ఉన్నత సేవ చేసినట్లేనని విద్యా వ్యవస్థలు లేకుంటే ఎంతోమంది విద్య వ్యవస్థ అందుబాటులో ఉండేది కాదని విద్యావస్థ నడిపించడం అంటే ఒక గొప్ప సేవ అని ఆయన కేజీరెడ్డి కళాశాల యొక్క యాజమాన్యాన్ని కొనియాడారు. ప్రతి ఏటా ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది ఈ సమసమాజ నిర్మాణానికి తోడ్పడుతున్న కేజి రెడ్డి కళాశాల విద్యా వ్యవస్థాపకులను కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విద్యార్థుల విభాగంఓ నిర్వహించినటువంటి కల్చరల్ యాక్టివిటీస్ కార్యక్రమాలను చూసి అభినందించడం జరిగింది. కెహెచ్ రెడ్డి కళాశాల డైరెక్టర్ డాక్టర్ రోహిత్ కందాకట్ల కార్యచనాలపై వారికి సలహాలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సత్యనారాయణరెడ్డి వార్షిక నివేదికను చదివి విద్యార్థులకు వివిధ రంగాల్లో విద్యాభ్యాసంలో పాటు సాధించిన విజయాలను వివరించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన శంకర్

తలకొండపల్లి,జూన్ 16 ప్రభాతవార్త: తలకొండపల్లి మండల పరిధిలోని మెదకోపల్లి గ్రామానికి చెందిన దరువుల కృష్ణయ్య(51) శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతి చెందడంపట్ల అతని భార్యాలు నిర్మలమ్మ, ఇందిరమ్మ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యరు. ఆదివారం మృతుని స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించి వ్యక్తిగ తంగా మండల జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు దరువుల శంకర్ 2000 వేలు, గ్రామ రైతు కమిటీ మాజీ అధ్యక్షుడు తిరుమణి ఈశ్వర్ గౌడ్ 2000 ఆర్థికసా యంగా అందజేశారు. పరామర్శించిన వారిలో మాజీ ఉపసర్పంచ్ షానముని నరేష్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దరువుల వెంక టేష్ గ్రామ నాయకులు రజనీకాంత్ పాండు రమేష్ ననీన్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మృతుడికి ఆర్థిక సాయం

మృతి చెందిన దరువుల కృష్ణయ్య కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్‌రెడ్డి 3000ల ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు తిరుమణి విష్ణుగౌడ్, మాజీ ఎంపిటిసి రాములు వెంకటరెడ్డి ఉన్నారు.

పొంచి ఉన్న ప్రమాదంతో జాగ్రత్త

పటాన్‌చెరు,జూన్ 16,ప్రభాతవార్త:

వెంకట్‌రావుపల్లి-చెన్నాయిపల్లి రహదారి పక్కన ఉన్న విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. ఒకవేళ ఎమరపాటుగా అటు దగ్గర నుండి వెళ్తే ప్రమాదం బారిన పడక తప్పదు. ఈ రహదారి వెంట అధిక సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. అలాగే శాలిపేట,చెన్నాయిపల్లి విద్యార్థులు మదూర్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాలినడకన వెళ్తుంటారు. గవ్వలపల్లి నుండి శాలిపేట, ఖాజాపూర్ మిదుగా రామాయంపేటకు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి. విద్యుత్తు నియంత్రిక వద్ద ఎలాంటి ఎలాంటి సూచికలు అక్కడ ఏర్పాటు చేయలేదు. పాదచారులు, విద్యార్థులు కాని అటు వెళ్లి అ విద్యుత్తు నియంత్రికకు చేతులు తగిలితే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. విద్యుత్తు అధికారులు స్పందించి విద్యుత్తు నియంత్రికను అక్కడి నుండి తిసి మరో స్థలానికి మార్చాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

తండాలో నూతన బోరు మోటర్‌ను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

స్వంత నిధులతో బోరుమోటర్ ఏర్పాటు

బొంరాస్‌పేట్,జూన్ 16ప్రభాతవార్త కొడంగల్ నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్ మండలం బోడబండ తండాలో గతకొన్ని రోజులుగా తాండావాసులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సేవాలాల్ యూత్ అసోసియోషన్ తరపున లక్ష్మణ్‌నాయక్ చొరవతో ఎట్టకేలకు సమస్య పరిష్కారమైందని తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గతంలో తండావాసుల తాగునీటి సమస్యపై మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడంతో అప్పట్లో మాజీ ఎమ్మెల్యే సహకారంతో నూతనంగా బోరు వేయించారు. బోరులో పుష్కలంగా నీరు ఉన్నా బోరుమోటర్ బిగించాలంటూ పలుమార్లు గ్రామపంచాయతీ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినా ఎలాంటి స్పందన లేదని తండావాసులు పేర్కొన్నారు.కాగా తండావాసుల తాగునీటి సమస్యపై స్పందించిన సేవాలాల్ యూత్ అసోసియోషన్ తరపున లక్ష్మణ్‌నాయక్ తన స్వంత నిధులతో మోటర్‌ను కొనుగోలు చేసి ఆదివారం మోటర్‌ను బిగించడంతో తాగునీటి సమస్య తొలగిపోయిందని తండావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా సేవాలాల్ యూత్ అసోసియోషన్ నాయకులు మాట్లాడుతు గతంలో ఎమ్మెల్యేగా పట్నం నరేందర్‌రెడ్డి ఉన్న సమయంలో బోరు వేయించడంతో పాటు సేవాలాల్ యూత్ అసోసియోషన్ అధ్వర్యంలో బోరు మోటర్ బిగించడంతో లక్ష్మణ్‌నాయక్‌కు తండావాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు తుకారం,మల్లేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జయరాం, మాజీ వార్డు సభ్యులు హన్యానాయక్,శంకర్,వినోద్‌లతో పాటు తండావాసులు ఉన్నారు.

కొనసాగుతున్న ఉపాధిహమీ గ్రామ సభలు

గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీఓ మల్లిఖార్జున్‌యాదవ్

బొంరాస్‌పేట్,జూన్ 16ప్రభాతవార్త బొంరాస్‌పేట్ మండలంలోని అన్ని గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహమీ పనులకు సంభందించి గ్రామసభలు కొనసాగుతున్నాయి.ఆదివారం మండల పరిధిలోని ఏర్పమళ్ళ,నాందార్‌పూర్ గ్రామాల్లో జాతీయ ఉపాధిహమీ పథంలో భాగంగా సోషల్ అడిట్ అనంతరం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు.2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు జరిగిన ఉపాధిహమీ పనుల గురించి గ్రామసభలో అధికారులు ప్రజలకు వివరించారు.కార్యక్రమంలో ఏపీఓ మల్లిఖార్జున్ యాదవ్,పంచాయతీ కార్యదర్శులు మహేశ్వరీ,సత్యనారాయణ,టెక్నికల్ అసిస్టేంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి దాతలు సహకారం అందించాలి: చైర్మన్

అన్నోజిగూడ సాయినగర్ కాలనీలో భూగర్భడ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, జూన్ 16, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ అభివృద్ధికి దాతలు తమ వంతు సహకారం అందించాలని చైర్మన్ బి. కొండల్ రెడ్డి కోరారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ సాయినగర్ కాలనీలో దాతల సహకారంతో నిర్మించిన భూగర్భడ్రైనేజీ పనులకు ఆదివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు. దాతలు దాదాపు ఒక లక్షా 30 రూపాయలు విరాళంగా 300 మీటర్ల మేరకు భూగర్భడ్రైనేజీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ భూగర్భడ్రైనేజీకి విరాళం అందించిన యేసు రత్నం, దుర్గా సాగర్‌లను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు కాలనీవాసులు వేణు మాధవ్, శ్రీనివాస్, నరేశ్, వెంకట్ రెడ్డి, శ్రీరామ్, సుధాకర్ తదితర్లు పాల్గొన్నారు.

కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ పుష్ప నగేష్

కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ పుష్ప నగేష్

పటాన్‌చెరు,జూన్ 16,ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రాపురం 2వ బ్లాక్‌లో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, స్థానికుల వినతి మేరకు ఆదివారం స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ సమస్యలను పరిష్కరించేందుకు బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో సుమారు రూ.7లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మంజూరు చేయించామని కార్పొరేటర్ తెలిపారు. త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తామని అన్నారు. పర్యటనలో చేయించిన ఇతర డ్రైనేజీల సమస్యలను త్వరలోనే నూతన ప్రతిపాదన చేయించి, త్వరలోఏ సమస్యలు కూడ పరిష్కరిస్తానని కార్పొరేటర్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అప్ప భాస్కర్, రాములు యాదవ్, తల్వార్ సత్తి, అప్పల జంగయ్య, సీఎం మల్లేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాలో పనులను పరిశీలించిన కార్పొరేటర్

సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస నగర్ కాలనీలో ఉన్న ఈద్గాలో జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక మైనార్టీ సోదరులతో కలిసి రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ పరిశీలించారు. అలాగే బక్రీద్ పండుగ రోజు చెత్తను బయట వేయకుండా జీహెచ్ఎంసీ ద్వారా ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్ కవర్లను మైనార్టీ సోదరులకు కార్పొరేటర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటైషన్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, హబీబ్, అబ్దుల్ గఫార్, అక్బర్, యాసీన్, నజీర్, సాబీర్, సీఎం మల్లేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శిఖంభూములు కబ్జాకు గురవుతున్నా పట్టించుకోని అధికారులు

హత్నూర జూన్ 16.ప్రభాతవార్త: ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నా సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని హత్నూర మండలం పరిధిలోని సికింద్లాపూర్,బ్రాహ్మణగూడెం గ్రామాల ప్రజాలు ఆరోపిస్తున్నారు.సికింద్లాపూర్ రెవెన్యూ గ్రామం(బ్రహ్మణగూడెం గ్రామపంచాయతీ) పరిధిలోని అయ్యవారి చెరువు శిఖంభూమీ ఖాజ్జాకు గురవుతున్నా సంబందిత అధికారులుపట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయ్యవారిచెరువు శిఖం భూమీలో సుమారు ఐదుఎకరాల భూమిని కబ్జాచేసి వ్యసాయసాగుకు సిద్దంచేస్తూన్నారని, దీనిని అడ్డుగించిన గ్రామస్థులకు సదరు వ్యక్తి,బెదిరింపులకు పాల్పడ్డాడని స్థానికులు ఆరోపించారు.ఎవరికి పిర్యాదు చేసుకుంటారో చేసుకోండంటూ నిర్లక్ష్యంగా సమదానం ఇస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయ్యవారి చెరువులో సుమారు యాభై ఎకరాల శిఖంభూమీ ఉందని, వంద ఎకరాల వరకు ఆయకట్టు ఉందని,శిఖం భూమీలో సుమారు ఐదుఎకరాలు కబ్జాకు గుదైందని గ్రామస్థులు ఆరోపించారు ఇరుగేషన్ అధికారులకు పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని, శనివారం హత్నూర తహసిల్దార్‌కు శిఖంభూమీ ఖబ్జాపై పిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు.జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకొని శిఖంభూమీ ఖబ్జాచేసిన వారిపై శాకపరమైన చర్యలు తసుకోవాలి స్థానికులు కోరుతున్నారు.శిఖం భూమీని కాపాడలని స్థానికులు కోరుతున్నారు.

శంషాబాద్ కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా కోనమూల్ల శ్రీనివాస్

శంషాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: శంషాబాద్ మండల్ మున్సిపల్ కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా ఆర్బీనగర్‌కు చెందిన కొనమోల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యఓడు జయంత్‌రావు స్టేట్ సెక్రటరీ బాల్కాజిగిరి ఆనంద్ శంషాబాద్ కౌన్సిలర్ కోణమొల్ల భారతమ్మ సమక్షంలో ఆదివారం ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా కోనమోల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి అర్జున్ ఉపాధ్యక్షుడిగా కుమ్మరి మహేష్ బాబు యూత్ విభాగం అధ్యక్షుడిగా శ్రీకాంత్ శంషాబాద్ టౌన్ యూత్ విభాగం అధ్యక్షుడిగా నరేష్ ప్రదాన కార్యదర్శిగా బక్క మొల్ల కుమార్ సలహాదారుగా కోనముల దేవేందర్ కుమార్ బాలరాజు మహేష్ భరత్ రమేష్ శేఖర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కోణమోల శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మర్లు సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు దోహదం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

చేవెళ్ల ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డిని సన్మానించిన ఉమామహేశ్వరి

శంషాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడిగా భారీ మోజార్టీతో విజయం సాధించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని బిజెపి నాయకులు ఆదివారం కలిసి సన్మానించారు. బారతయ జనతాపార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకురాలు జనహిత సొసైటీ వ్యవస్థాపకు రాలు ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నివాస గృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు దుర్గామాత అమ్మవారి శేషవస్త్రము కప్పి అమ్మవారి కుంకుమ పెట్టి శక్తి కంకణధారణ చేసి శుభా కాంక్షలు తెలియజేశారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసిన వారిలో పెంటయ్య చక్రపాణి పంతులు రాంరెడ్డి శ్రీపాల్‌రెడ్డి అంజన్ పుష్ప తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పొదుపు సంఘం చేయూత

శంషాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: సరోజినీదేవి మహిళా పొదుపు సంఘం సభ్యురాలు సంధ్య ఇటీవల మరణించడంతో పొదుపు సంఘం చేయూతనిచ్చింది. సురక్ష విపత్ సహాయం క్రింద 25 వేల రూపాయలు సంధ్య కుటుంబసభ్యులకు అదివారం అందజేశారు. పొదుపు సంఘం సభ్యులు ఎవరైనా మృతి చెందితే సభ్యురాలి వారసులకు 25 వేల రూపాయలు ఇవ్వాలని గతంలో నిర్ణయించినట్లు తెలిపారు. సరోజినీ మహిళా పొదుపు సంఘం ప్రెసిడెంట్ సునంద సభ్యులు చైరమొని దీపామల్లేష్ చింతల శోభ చింతల హైమావతి రంగ పద్మ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపం నిర్మాణం కోసం శంఖుస్థాపన

ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి

గణేష్ మండపం నిర్మాణం కోసం శంఖుస్థాపన చేస్తున్న దృశ్యం

పటాన్‌చెరు,జూన్ 16,ప్రభాతవార్త: భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బీడీఎల్ కాలనీలో గణేష్ మండపం శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు వి.ఆదర్శ్‌రెడ్డి హాజరయ్యారు. గట నెల బీడీఎల్ కాలనీ సోసైటి సభ్యులు,కాలనీ వాసులు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డిని కలిసి గణేష్ మండపం నిర్మాణం కోసం సహాయం అడిగారు. కార్పొరేటర్ వెంటనే స్పందించి గతంలో ఇచ్చిన మాట ప్రకారం తన స్వంత నిధులతో కాలనీ సభ్యులతో కలిసి నెల రోజుల్లో నిర్మాణం చేపట్టి పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం ఆదర్శ్ రెడ్డి చేతుల మీదుగా గణేష్ నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీ వాసులు గణేష్ మండపం నిర్మాణం కోసం సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారలు ఉంటాయని ఆదర్శ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సోసైటి సభ్యులు విఠల్‌రెడ్డి, రమేష్, కాలనీ వాసులు రాఘవ చారి, సీతారాం శాస్త్రి, శ్రీనివాస్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మదన చారీ, జైపాల్, సత్యనారాయణ, త్రిపాల్ తదితరులున్నారు.

విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బలరా

రామచంద్రాపురం,జూన్ 16,ప్రభాతవార్త: విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని బీజేపీ సంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రభుత్వ ప్రవేటు విద్యా సంస్థలో అనేక సమస్యలున్నాయని వాపోయారు. వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా 40వేలకు పైగా ప్రభుత్వ,ప్రవేటు పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అందులో 59 లక్షలకు పైన విద్యార్థులు చదువుతున్నారని, అలాగే అదనంగా ఇంటర్మీడియేట్, డిగ్రీ,పీజీ, ఇతర వృత్తి విద్యా కళాశాల ప్రభుత్వ, ప్రవేటు యూనివర్సిటీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల విషయంలో అతి కీలంగా వ్యవహరించే విద్యాశాఖకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రభుత్వాన్ని ప్రజల పక్షాణ డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ప్రవేటు పాఠశాలలో అధిక ఫీజులను వసూలు చేయడమే కాక పుస్తకాలు, బట్టలు, వివిధ స్టేషనరీ వస్తువులు అధిక రేట్లకు అమ్మడం జరుగుతుందన్నారు.అదే విధంగా నిబంధనలకు విరుద్దంగా పాఠశాల నిర్మాణం, క్రీడలు ఆడుకోవడానికి సరైన క్రీడా స్థలం లేకపోవడం, ఫిట్నెస్ లేని బస్సులను అనుమతించడం వంటి వాటిపైన ప్రభుత్వం తగు చర్యలను తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

మంత్రి వర్గంలో కసిరెడ్డి నారాయణరెడ్డికి చోటు కల్పించాలి

కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోతుగంటి గణేష్

తలకొండపల్లి,జూన్ 16 ప్రభాతవార్త: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారా యణరెడ్డికి మంత్రి వర్గంలో చోటు కల్పించి విద్యాశాఖను కేటాయిం చాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గత 9 సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా అనుభవం ఉన్నవారు మరియు విద్యావ్యవస్థలపై అపారమైన అనుభవం ఉన్నవారు. అంతేకాకుండా ఎన్నో సంవత్సరాలుగా స్కూలు కాలేజీలు స్థాపించి ప్రిన్సిపాల్ నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన వ్యక్తి ఈ రోజుల్లో విద్యార్థుల సమస్యలు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి కాబట్టి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి మల్లేష్, పెరుమండ్ల శ్రీశైలం పోతుగంటి బాలకృష్ణయ్య మీసాల శ్రీను పోతుగంటి యాదయ్య పోతు గంటి సురేష్ పోతుగంటి మహేష్ పెరుమండ్ల కృష్ణ పోతుగంటి మహేష్ అచ్చిగారి భాస్కర్ పోతుగంటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో మిత్రురాలికి ఆర్థిక సాయం

బాల్య మిత్రురాలికి ఆర్థిక సాయం చేస్తున్న తోటి పూర్వ మిత్రులు

యాచారం జూన్16,ప్రభాతవార్త : ఆదపలో ఉన్న పూర్వ తోటి విద్యార్థిని మిత్రురాలికి అండగా నిలిచి 35 వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన ఆరెఫా గత కొంత కాలంగా అనారోగ్యంతో కొట్టుమిట్టాతున్నారని తెలుసుకున్న 2001-02 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు అందరూ కలిసి బాధితరాలికి 35 వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎంత ఉన్నా తోటి వారికి సహాయం చేయడంలోనే ఎంతో సంతృప్తి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జంగయ్య ,కృష్ణ,సత్య వీరారెడ్డి,బుగ్గ రాములు, యాదగిరి,శ్రీను,మధుకర్,స్వప్న,యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం కుమ్మర సంఘం అధ్యక్షుడిగా శ్రావణ్ కుమార్

కుమ్మర సంఘం నాయకులతో ఇబ్రహీంపట్నం అధ్యక్షుడు శ్రావణ్ కుమార్

యాచారం జూన్16,ప్రభాతవార్త : యాచారం గ్రామానికి చెందిన కొండాపురం శ్రావణ్ కుమార్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కుమ్మర సంఘం అధ్యక్షులుగా ఆదివారం నియమితులయ్యారు.యాచారం మండల కుమ్మర సంఘం అధ్యక్షుడిగా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేసిన ఆయనకు సంఘం పెద్దలు ఆయన సేవలను గుర్తించి నియోజకవర్గ అధ్యక్షుడిగా నియమించినటున్న సంఘం పెద్దలు పెర్కొన్నారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ...తనపై నమ్మకంతో విశ్వాసంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితులైనందుకు సంఘం పెద్దలకకు తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.బాధ్యతగా నడుచుకుంటూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరన్న,రాష్ట్ర ప్రచార కార్యదర్శి శంకరన్న,రాష్ట్ర కార్యదర్శి ఆడాల గణేష్,జిల్లా యూత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో కమిటటీ వేయడం జరిగింది. సీనియర్ నాయకులు కాసుల పాండు ఏరుకొండ రాములు,సంఘం కృష్ణ,డాక్టర్ జయప్రకాష్,డాక్టర్ శంకర్,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

చంద్ర



చిన్నంగి వెంకటేశంను సన్మానిస్తున్న కావలి గణేష్ తదితరులు

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిషరీస్ కో-ఆపరేటివ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా చిన్నంగి వెంకటేశంముదిరాజ్

దుండిగల్, జూన్ 16 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ గ్రామానికి చెందిన చిన్నంగి వెంకటేశంముదిరాజ్ నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పిషరీస్ కో-ఆపరేటివ్ వెల్ఫేర్ కమిటి చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈమేరకు మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కావలి గణేష్ ఆదివారం వెంకటేశం నివాసానికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ మత్స్యకార కుటుంబాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తున్న వెంకటేశం మరిన్ని ఉన్నతస్థానాలను అందుకోవాలని అభిలషించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బండారి మహేష్, నాయకులు ఆకుల ప్రేమ్‌కుమార్, దొంతి మహేశ్‌ముదిరాజ్, మైలారం యాదగిరి, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పుస్తకాలు పంపిణీ చేస్తున్న వి.హనుమంతరావు

హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త: విద్యార్థులు చురుగ్గా ఉంటూ సృజనాత్మకతతో ఆలోచించాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు, ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం ఆయన జన్మదిన సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంచిపెట్టారు. బాగ్‌అంబర్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారీగా తరలి వచ్చిన వివిధ జిల్లాల పార్టీ నాయకులు, విహెచ్ ఆత్మీయ సన్నిహితులు, అభిమానులు, ఎందరో పాఠశాల విద్యార్థులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. వి.హనుమంతరావు కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. అనంతరం టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యం లో, కార్యక్రమంలో పాల్గొన్న వివిధ స్కూల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలను, స్టేషనరీ సామగ్రినీ పంచివారు విద్యలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

కురుమ సంఘం అభివృద్ధికి సభ్యులు చొరవచూపాలి

మాట్లాడుతున్న కురుమ సంఘం సభ్యులు

అత్తాపూర్ జూన్16,ప్రభాతవార్త : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కురుమ సంఘం సమావేశం ఆదివారం సంధ్యానగర్ కాలనీలో నిర్వహించారు.సమావేశంలో సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్‌కురుమ మాట్లాడుతూ... సంఘంలోని సభ్యులంతా సంఘం అభివృద్ధికి మరింత చొరవ చూపాలని కోరారు. బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని కురుమ కులస్తుల అందరిని సంఘంలో సభ్యులుగా చేర్చాలనని కోరారు.సంఘం ఆధ్వర్యంలో చేపటేన్న ప్రతికార్యక్రమానికి విధిగా హాజరు కావాలన్నారు.ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ...జూలై నెల నుండి ప్రతినెల సంఘం సమావేశాన్ని నిర్వహించనున్నటున్న తెలిపారు.ప్రతినెల సంఘం సభ్యులు ఈ సమావేశాలకు హాజరు కావాలన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు మల్లేష్ కురుమ,కార్యదర్శి బాబురావు కురుమ,ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యనారాయణ కురుమ, సభ్యులు జగదీష్ కురుమ, కృష్ణయ్య కురుమ పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

పేట్ బషీరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త : వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోతవం సందర్భంగా ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య చారి, ముఖ్య సలహాదారులు బాలరాజ్‌చారి, సలహాదారులు జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చారి, ఉపాధ్యక్షులు రమేష్‌చారి, వీరేశంచారి, సంయుక్త కార్యదర్శి నారాయణచారి, కోశాధికారి ఆంజనేయులుచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజిలి కృష్ణ, గార శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, భరత్ పాల్గొన్నారు.

బక్రీద్ వేడుకలకు ఇతర రాష్ట్రాల నుంచి మేకలు

కంటోన్మెంట్,జూన్ 16 ప్రభాతవార్త: బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లి పెన్ష్‌లైన్ ప్రాంతానికి చెందిన ముస్లిం మైనార్టీలు కర్నాటక, పంజాబ్, మహారాష్ట్ర, అజ్మీర్, గుంటూరు ప్రాంతాల నుంచి తీసుకు వచి ్చన పోటేళ్లను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నేతలు ఎషకీబ్, షరీఫ్, ఎం.ఏ.ఖయుం తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి కవి జల్ది విద్యాధరరావు

చిక్కడపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: రచయిత జల్ది విద్యాధరరావు రచనలు గోదావరి నదీ పరవళ్ళుతొక్కుతున్నట్లు ఉండడంతో పాటు పదాల పొందిక ఎంతో అద్భుతంగా ఉంటుందని ప్రముఖ కవులు, సాహితీవేత్త, రచయిత్రులు అభిప్రాయపడ్డారు. విమల సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టిసి క్రాస్‌రోడ్స్‌లోని సిటీ కల్చరల్ సెంటర్‌లో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జల్ది విధ్యాధరరావు రచించిన అంతరంగపు భాష, తోటమాలి మాలిమి రెండు పుస్తకాలు ఆంగ్ల అనువాదకులు కె.రవీంద్రాచారి రచించిన ఆంగ్ల అనువాద పుస్తకాలు 'వాయిస్ ఆఫ్ సోల్, ది గార్డెనర్స్ లౌ' ఆవిష్కరణ సభ ప్రముఖ కవి, విమర్శకులు, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షుడు కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ హిందీ అనువాధకులు, కవి ప్రొఫెసర్ జివి.రత్నాకర్, ప్రముఖ రచయిత్రి, కుసుమ ధర్మన్న ఫౌండేషన్ అధ్యక్షురాలు రాధా కుసుమ మాట్లాడారు. జల్ది విధ్యాధరరావు రచనల్లో ప్రేమతత్వం తొణికిసలాడుతుంటుందని, ముఖ్యంగా అర్థవంతంగా రచనలు ఉంటాయన్నారు. ప్రముఖ కవయిత్రి, సమీక్షకురాలు విమలసాహితీ సహ సంపాదకులు మంజుల సూర్య, ప్రముఖకవులు కె.శ్రీనివాస్‌గౌడ్, సిరికొండ నరసింహ రాజు పాల్గొనగా పుస్తకాలను ప్రముఖ ఆంగ్ల కవయిత్రి కొల్లా కృష్ణ మాధవి సమీక్షించారు. కార్యక్రమానికి ముందు 'ఐచ్చికం' అంశంపై కవిసమ్మేళనం జరిగింది.

గ్రంథాలను ఆవిష్కరిస్తున్న కృష్ణ, రాధాకుసుమ, రత్నాకర్ తదితరులు

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

మల్కాజిగిరి, జూన్ 16 ప్రభాతవార్త : మల్కాజ్‌గిరి ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఓల్డ్ మల్కాజ్‌గిరిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో - కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరయ్యారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి అన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియపారు. వైశ్యుల ఎన్నో సంవత్సరాల కల అయిన ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రబుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేద వైశ్యులకు అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నామినేటెడ్ పదవులను ఆర్యవైశ్యులకు అందే విధంగా కృషి చేస్తానని, దేశ వ్యాప్తంగా 17 కోట్ల మంది వైశ్యులను ఏకం చేయడమే అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ లక్ష్యం అని అన్నారు. అధ్యక్షుడిగా పాత శ్రీనివాస్ గుప్త, కార్యదర్శిగా అలంపల్లి సురేష్‌గుప్త, కోశాధికారి బివిఎస్ గుప్త, మహిళ విభాగం అధ్యక్షురాలుగా గీతరాణి, కార్యదర్శిగా ఉమా మహేశ్వరి కోశాధికారిగా శారదలచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్, బీజేపీ నాయకులు ప్రభుగుప్త, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద నాగభూషణంగుప్త, జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌గుప్త, ఐవిఎఫ్ తెలంగాణ కార్యదర్శి పబ్బ చంద్రశేఖరగుప్త, మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్‌గుప్త, శ్రీనివాస్‌గుప్త, సాయిబాబాగుప్త తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులతో ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు

ఘనంగా రామోజీరావు సంస్మరణసభ

హైదరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త: జీవితంలో విజయం సాధించిన ప్రముఖులు తాము వెళ్తూ తమ ఉనికిని వదిలేసి వెళ్తారని, ఆ స్ఫూర్తితో మరింత మంది విజయశిఖరాలకు ఎదుగుతారని, అందులో తాము కూడా ఉన్నందుకు గర్వపడుతున్నామని ప్రముఖ పత్రికా సంపాదకులు అభివర్ణించారు.సోమాజిగూడలోని ప్రెస్‌క్లబ్‌లో ఈనాడు గ్రూపు అధినేత స్వర్గీయ రామోజీరావుకు అక్షరాంజలి పేరుతో జరిగిన సంతాప కార్యక్రమం లో పలువురు పాత్రికేయులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాటాడుతూ తెలుగు పత్రికకు జాతీయ స్థాయి గుర్తింపు కల్పించిన రామోజీరావు, లక్ష్యసాధనకోసం ఎంతైనా కష్టపడతారన్నారు. రామోజీరావు తెలుగు జర్నలిజానికి దేశ విదేశాల్లో ఎంతో పేరు రావడానికి విశేష కృషి చేశారన్నారు. ఉన్నతమైన వ్యక్తిత్వంగల ఆయన, లోతైన అవగాహన తెచ్చుకున్న తరువాతే, పత్రికా రంగంలోకి అడుగుపెట్టి సుధీర్ఘ విజయ ప్రయాణం చేశారన్నారు. ఆయన ఉనికి మరింత మందికి ఆదర్శంగా నిలిచిందని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ఎదిగిన వారు, ఎదుగుతున్న వారు ఎంతో మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీధర్ మాట్లాడుతూ కాలం మారుతున్న తరుణంలో, యువతరం చేసే కొత్త ఆలోచనలపై రామోజీవావుకు ఎనలేని విశ్వాసమని తెలిపారు. సృజనాత్మకతతో కూడిన ఆలోచనలను, కళాకారులను ఆయన ఎంతగానో ఆదరించి అండగా నిలబడే వారని వ్యాఖ్యానించారు. ఈనాడు ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ, రామోజీ రావు నుంచి ఏదైనా నేర్చుకోవచ్చు గానీ ఆయన సాహస ప్రవృత్తిని మాత్రం ఎవ్వరూ నేర్చుకోలేరన్నారు. ఒక తెలుగు దిన పత్రికను ఆయన 46ఏళ్ళ పాటు విజయవంతంగా నడపడం ఆయన విజయాల్లో మైలురాయిగా అభివర్ణించారు. 39 సంవత్సరాల పాటు ఆయనతో చేసిన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు.

ఈనాడు తెలంగాణ ఎడిటర్ డీఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, రామోజీరావు ప్రతీ వ్యాపా రాన్నీ ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దారన్నారు. నిరంతరం చదువుతూ కనిపించే ఆయన, ఏదైనా వ్యాపారానికి సంబంధించిన ఆలోచనని తన డైరీలో రాసిపెట్టుకుని, అనుకున్న సమయానికి పక్కా ప్రణాళికతో అమలు చేసేవారని తెలిపారు. తాను ఈనాడులో రిపోర్టర్‌గాచేరి అడ్మినిస్ట్రేషన్‌కు వెళ్లడంతో రామోజీరావును కలిసే అవకాశం ఎక్కువ సార్లు వచ్చిందని, ఆయన ఆలోచనలు నిరంతరం వ్యత్యాసంగా, చాలా కొత్తగా అనిపించేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంపాదకులు కె.రామచంద్ర మూర్తి, నమస్తే తెలంగాణ సంపాదకుడు కృష్ణమూర్తి, ప్రెస్ అకాడమీ మాజీ అధ్యక్షుడు అల్లం నారాయణ తదితరులు పాల్గొని మాట్లాడారు. అంతకుముందు రామోజీరావు చిత్రపటానికి పలువురు పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.

రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీనియర్ పాత్రికేయులు

వల్లీశ్వర్ దంపతులను సన్మానిస్తున్న రమణాచారి తదితరులు

మనిషిని స్మరించుకోవడమే ఆయనకిచ్చే ఘననివాళి

విశ్రాంత ఐఎఎస్ అధికారి రమణాచారి

రవీంద్రభారతి, జూన్ 16 ప్రభాతవార్త : మనిషి బతికున్నప్పుడు ఆహాఓహో అంటూ భజన చేయడం కాదు, లేనప్పుడు కూడా ఆయన మంచి గుణగణాలను పొగుడుతూ గుర్తుంచుకొంటే ఆ వ్యక్తికిచ్చే నిజమైన ఘననివాళి అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. తల్లిదండ్రులే కనిపించే దైవం, వారిని గౌరవించడం మన సంస్కృతికి విరుద్ధంగా బతికున్న వారిని వృద్ధ ఆనాథాశ్రమాలకు అప్పజెప్పుతున్న ఈతరానికి 77ఏళ్ల ద్వానాశాస్త్రిని నేటికీ తలచుకోవడం, ఆయన కుమారుడు ద్వాదశి శశికాంత్ స్మరించుకొంటూ స్మారక పురస్కారం ఏర్పాటు చేయడం హర్షదాయకం, యువతకు స్ఫూర్తిదాయకమని ద్వానాశాస్త్రిని తలచుకొంటూ ఘననివవాళులర్పించారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్, ద్వానా సాహితీ కుటీరం సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖకవి డా. ఏనుగు నరసింహారెడ్డి సభాధ్యక్షతన జరిగిన సాహిత్య సవ్యసాచి, విమర్శన కళాప్రవీణ డా. ద్వానాశాస్త్రి 77వ జయంతి సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు,విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు బైస దేవదాసు, శంకర నారాయణ, ద్వానాశాస్త్రి కుమారుడు ద్వాదశి శశికాంత్, మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత, సంపాదకుడు జి.వల్లీశ్వర్ దంపతులను ఘనంగా సత్కరించి కిన్నెర-ద్వానాశాస్త్రి స్మారక పురస్కారం బహూకరించి అభినందించారు.

రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్తు పాలకవర్గాన్ని నియమించాలి

బిజెపి ఎండోమెంట్ విభాగ కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌ప్రసాద్ తివారీ

నాంపల్లి, జూన్ 16 ప్రభాతవార్త : రాష్ట్రంలో బ్రాహ్మణుల బహుళ ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు పాలకవర్గాన్ని వెంటనే నియమించాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎండోమెంట్ విభాగం కార్యవర్గ సభ్యుడు సుదర్శన్ ప్రసాద్ తివారీ డిమాండ్ చేశారు. 10రోజుల గడువులో నియమించాలని, లేనిపక్షంలో లక్షమంది బ్రాహ్మణులతో రాష్ట్ర అసెంబ్లీని ముట్టడిస్తామని, దీనికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ దిశగా బ్రాహ్మణ వర్గాలన్నీ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. బ్రాహ్మణుల ఆర్థిక వెసులుబాటు, పురోగతి, సంక్షేమానికి వివిధ పథకాల అమలు కోసం బ్రాహ్మణ పరిషత్తుకు తగినన్ని నిధులు ప్రకటించాలని కోరారు. అలాగే రాష్ట్ర దేవాదాయశాఖ ఆధీనంలో ఉన్న ఆలయాల పరిస్థితి అధ్వానంగా ఉందని, శిథిలావస్థకు చేరుకుంటున్నాయని, అర్చకులకు నెలనెలా సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయా ఆలయాల మరమ్మత్తులు, పునరుద్ధరణకు ప్రభుత్వం వెంటనే తగునిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వారి ఆగ్రహానికి లోనుకావద్దని హితవుపలికారు.

యువకుడి ఆత్మహత్య

ముషీరాబాద్, జూన్ 16, ప్రభాతవార్త: ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒక యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గాంధీనగర్ సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం బన్సీలాల్‌పేటలో ఏ.సుబ్రహ్మణ్యం(18) తన తల్లి సాలుబాయితో కలసి నివసిస్తున్నాడు. శనివారం రాత్రి తన సోదరుని ఇంటికి వెళ్లటంతో ఇంట్లో సుబ్రహ్మణ్యం ఒంటరిగా ఉన్నాడు. ఈ క్రమంలో సాలుబాయి తన కొడుకు అన్నం తిన్నాడో లేదో చూసిరమ్మని సోదరుని కొడుకు అయిన విఘ్నేష్‌ను పంపింది. విఘ్నేష్ ఇంటికి వచ్చి తలుపు కొట్టగా సుబ్రహ్మణ్యం తలుపుతీయలేదు. విఘ్నేష్ తలుపు సందులోనుండి చూడగా లోపల సుబ్రహ్మణ్యం చీరతో ఫానుకు ఉరి వేసుకుని కనిపించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు ఆత్మహత్యకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.

మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డినికలిసిన కొలన్ హన్మంత్‌రెడ్డి

చెరువులను, కుంటలను కాపాడండి..

నిజాంపేట్, జూన్ 16, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న చెరువులు, కుంటలు గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతానికి గుంయ్యాయని, వాటిని కబ్జాదారుల నుంచి కాపాడి భూ ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఆదివారం విన్నవించారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గంలో కబ్జాకు గురైన, గురవుతున్న చెరువులు, కుంటల నివేదికను అందజేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు చెరువులు రూపుకోల్పోయి కబ్జాకు గురయ్యాయని ఈ సందర్భంగా ఆయన ఆందోళ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, జితేందర్ పాల్గొన్నారు.

అనాథపిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

తార్నాక, జూన్ 16 ప్రభాతవార్త : డిఎఫ్ఎన్ఎస్ ఆధ్వర్యంలో శాంతి నగర్‌లోని క్యాప్ బౌల్ ఆర్గనైజేషన్ అనాథాశ్రమంలోని అనాథ పిల్లలకు ఉచితంగా స్టేషనరీ, పుస్తకాలు, పెన్నులను పంపిణీచేశారు.అనంతరం పిల్లల కు నాణ్యమైన భోజనం అందజేశారు. ఈ సందర్భంగా డిఎఫ్ ఎన్ఎస్ సంస్థ ప్రతినిధి దీపక్ వర్మ మాట్లాడుతూ తామ అందరం వివిద సంస్థల్లో ఉద్యోగాలు చేస్తూ జీతంలో ప్రతినెల కొంతమేర పోగుచేసుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఖర్చుచేస్తుంటామని చెప్పారు. అనంతరం క్యాప్ బౌల్ సంస్థ అధ్యక్షులు జి.విక్టర్ సామ్, జి.సునిత మాట్లాడుతూ సేవలందించేందుకు ముందుకువచ్చిన వారందరికి కృతజ్ఞతలన్నారు. అనాథపిల్లలకు సేవందించాలని ఇలాంటి సేవలను నగర వ్యాప్తంగా చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో దీపక్‌వర్మ, నజీబ్, నర్సింగ్, శేఖర్, బాలకృష్ణ, శివకుమార్, నాగరాజు, దత్తు, అర్షద్, రియాజ్, విక్రమ్, ఎల్లారెడ్డితో పాటు స్థానిక బిజేపీ జిల్లా నాయకులు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

బిసిల రిజర్వేషన్ల పెంపునకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

టిపిసిపి ఓబిసి సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్‌యాదవ్

సైఫాబాద్, జూన్ 16 ప్రభాతవార్త: బిసిల కులగణనకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్‌ల పెంపునకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని బిఆర్ఎస్ ప్రేరేపిత బిసి నాయకులు గుర్తించాలని టి-పిసిపి ఓబిసి సేల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్‌యాదవ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ బిసిలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల కులగణనకు జివొ నెంబరు 26ను విడుదల చేసి 150 కోట్ల రూపాయలను కేటాయించిందన్న విషయాన్ని బిసి నాయకులు తెలుసుకోవాలని ఆదివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసిల రిజర్వేషన్‌లను 33 శాతం నుంచి 22 శాతంకు తగ్గించిన పార్టీలను వదిలి 42 శాతంకు కట్టుబడిఉన్న కాంగ్రెస్ పార్టీపై బిసినాయకులు బురద చల్లడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. బిసిల రిజర్వేషన్‌ల శాతాన్ని బిఆర్ఎస్ తగ్గించినప్పుడు బిసి జన సమితి నేత రాజారాయాదవ్ వారి ఆధినేతను ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 50 శాతం రిజర్వేషన్‌లపై సిలింగ్ ఎత్తివేస్తామని ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చిన విషయాన్ని బిసి నేతలు గుర్తుకోవాలన్నారు. బిసిలకు ద్రోహం చేసిన బిఆర్ఎస్ నేతల మోచేతి నీళ్ళు తాగుతున్న ఈ బిసి ద్రోహులు కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ ప్రేరేపిత బిసి నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మాని సిఎం రేవంత్‌రెడ్డికి సహకరించాలని కోరారు.

అభినయకౌశలం రవీనా రిషిత ద్వయ భరతనాట్య విన్యాసం

రవీనా, రిషితల భరత నాట్య రంగ ప్రవేశంలో ఒక దృశ్యం

నాంపల్లి, జూన్ 16 ప్రభాతవార్త : ప్రఖ్యాత నాట్యగురువు పశుమర్తి రామలింగశాస్త్రి చిన్నారి శిష్యుల ద్వయం రవీనా, రిషిత భరతనాట్య రంగ ప్రవేశం రసరమ్యం, ముగ్ధమనోహరంగాసాగింది. ఆదివారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో రవీనా, రిషితలు తమ భరతనాట్య రంగప్రవేశాన్ని ముందుగా నటరాజుకు పుష్పాంజలి సమర్పించి ప్రారంభించి ప్రదర్శన నిర్విఘ్నంగా కొనసాగేలా దీవించాలని గణనాథుని వేడుకుంటూ ప్రదర్శనను శుభారంభం కావించారు. అనంతరం గణేష పంచరత్నం, జతిస్వరం, శబ్దం, పదవర్ణం, కీర్తనం, తిల్లానా, మంగళం తదితర అంశాలను ఆంగిక స్వాతికాభినయాలతో శృతి లయబద్ధంగా అద్భుత హావభావాలను ప్రదర్శించి ప్రశంసలందుకొని విచ్చేసిన అశేష ప్రేక్షకులను కట్టిపడేశారు. గురువు రామలింగశాస్త్రి నట్టువాంగం, మృధు రవళి గాత్రం; ఎం.చంద్రకాంత్ మృదంగం; కె.సాయికుమార్ వయోలిన్; ఉమావెంకటేశ్వర్లు వేణువు, వి.శ్రీధరాచార్య ఘట్టంలతో వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించి ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు. చివరిగా విచ్చేసిన అతిథులు చిన్నారి నర్తణీమణులు రవీనా, రిషితలను ఘనంగా సత్కరించారు.

అవిశ్రాంత కలం యోధుడు ద్వా.నా.శాస్త్రి

చిక్కడపల్లి, జూన్ 16 ప్రభాతవార్త: అవిశ్రాంత కలం యోధుడు ద్వా.నా.శాస్త్రి అని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి, ప్రముఖ సాహితీ విమర్శకులు రమణ వెలకమన్ని అన్నారు. ఎందరో మహోను భావులు మధురస్మృతులు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం త్యాగరాయ గానసభలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు డాక్టర్ ద్వా.నా.శాస్త్రి జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా జనార్దనమూర్తి, రమణ వెలమకన్ని మాట్లాడుతూ ద్వా.నా.శాస్త్రి ఉపన్యాసాలతో రికార్డులు సాధించారని, సివిల్స్ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు తెలుగు బోధించడం ద్వారా ఉత్తమ గురువుగా తన పేరును సార్థకం చేసుకున్నారన్నారు. రచయితగా, వక్తగా, కవిగా, గురువుగా, విమర్శకుడిగా అందరివాడుగా గుర్తింపు పొందిన వ్యక్తి ద్వానా.శాస్త్రి అని అన్నారు. అక్షరాన్ని అద్భుతంగా ప్రయోగిస్తూ రచనలు చేయడం ద్వారా ద్వానా.శాస్త్రి ప్రతిభకు నిదర్శనమన్నారు. తెలుగుభాషాభివృద్ధికి కలం పట్టిన వ్యక్తి ద్వానా.శాస్త్రి అని, ఆయన అక్షరకృషీవలుడు అని కీర్తించారు. ద్వానాశాస్త్రి అని పిలువబడే ద్వాదశి నాగేశ్వరశాస్త్రి వివిధ పత్రికలకు పలు సాహితీ ప్రక్రియలలో రచనలు అందించి సాహితీ ఖజానాగా గుర్తింపు పొందారన్నారు. ఎందరో గ్రంథాలకు సమీక్షలు నిర్మోహమాటంగా రాసిన శాస్త్రి ఎనబై పైగా వివిధ ప్రక్రియలలోరచనలు చేశారన్నారు. తెలంగాణ సాహిత్యవీణ పేరిట తెలంగాణలో లబ్ధ ప్రతిష్టులైన గ